నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శనివారం | అక్టోబర్ 21, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిన రావుల



నవతెలంగాణ- వనపర్తి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో రావుల చంద్రశేఖర్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ రాములు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మందా జగన్నాథం పలువురు నాయకులు ఉన్నారు.

అక్రమ కేసులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు



మహబూబ్ నగర్ : అక్రమ కేసులతో విద్యార్థి ఉద్యమని ఆపలేరని మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. శుక్రవారం జిల్లా కోర్టులో 2016లో అప్పటి ప్రభుత్వం నమోదు చేసిన కేసులు కోర్టు కొట్టేసింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్ని నిర్బంధాలు ఎదురైన విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.2016 లో విద్యారంగ సమ స్యలు పరిష్కరించాలని సంక్షేమ హాస్టల్ సమస్యలపై విద్యార్థి సమరభేరి సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా కలెక్టరేట్ ముట్టడి వెళ్లిన సందర్భంలో పెట్టిన అక్రమ కేసును ఈరోజు జిల్లా కోర్టు మహ బూబ్ నగర్‌నందు కొట్టి వేసింది. ఈ కేసులో బి.శివవర్మ, టి.రాఘవేంద్ర, బి కుమార్, జి రాజ్ కుమార్ , ఎం భాస్కర్ నాయక్ కురుమయ్య , వెంకటాపురం రఘు ఉన్నారు.

చేరికల వెనుక మతలబు.. ?!

- మా సానుభూతిపరులే.. మా ఇన్ఫార్మర్లే..
- బలాబలాలు తెలుసుకునేందుకే
- ఎమ్మెల్యే అభ్యర్థుల ఆదేశాల మేరకే నా..?
- ప్రచార జోష్ లో సోషల్ మీడియా



అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అటవీ ప్రాంతం. ఒకప్పుడు అంటే మూడు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో అన్నలు, నక్సలైట్లు, మావోయిస్టులు వారి ప్రాబల్యం అధికంగా ఉన్న సమయంలో... వారి కదలికలను పోలీసులు మరియు పోలీసుల చర్యలను మావోయిస్టులు తెలుసుకునేందుకు అప్పట్లో కొందరిని రహస్యంగా ఎంచుకునే వారు. ఈ ప్రయత్నంలో భాగంగానే వచ్చిన పేర్లు సానుభూతిపరులని, ఇన్ఫార్మర్లు అని.! ప్రస్తుతం ఈ పదాలు అచ్చంపేట నియోజకవర్గంలో మరోసారి వినిపిస్తున్నాయి. 2023 ఎన్నికల నోటిఫికేషన్ ముందు నుంచి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా.. అనే తీరులో ఆయా గ్రామాల్లో పార్టీలలో చేర్పించుకుంటూ కండువాలు కప్పుతూ చేరికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలోనే ఫలానా పార్టీలో చేరిన వారు మా పార్టీ వారే.. మేమే పంపించాం.. వాళ్లు మా సానుభూతిపరులు అని ఒకరు చెప్పుకుంటుండగా.. లేదు లేదు ఆ పార్టీలో చేరిన వారు మా ఇన్ఫార్మర్లు అంటూ మరొకరు చెప్పుకుంటున్నారు. 30 ఏళ్లుగా వినిపించిన ఈ పదాలు మళ్లీ ఈ మధ్యకాలంలో ఎన్నికల సమయంలో వినిపించడం పట్ల చర్చనీయాంశమయ్యింది. కాకపోతే అప్పుడు వాళ్లు ఇప్పుడు రాజకీయ నాయకులు.. ఒకరి సమాచారం ఒకరు తెలుసుకునేందుకే అన్నట్లుగా.. కండువాలు మార్చుతూ ఆయా పార్టీలలో చేరుతున్న మతలబు ఇదా..?! అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్న వైనం నవ తెలంగాణ కథనంలో..

నవతెలంగాణ -బల్మూరు

బల్మూరు మండలంలో ఇటీవల కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి.. బీఆర్ఎస్ నుండి కాంగ్రెసులోకి చేరికలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఒకరిని మించి ఒకరు పోటాపోటీగా చేరికల కొరకు తాపత్రయపడుతున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. 'ఎవరిని ఎందుకు కాదనాలే.. ఎవరు పిలిస్తే వాళ్లకు వస్తామని చెప్పాలే.మండలంలోని ఆయా గ్రామాల సామాన్య ప్రజానీకం రైతులు మహిళలు గ్రామాలలో చర్చించుకోవడం వినిపిస్తున్నది. కొందరు కార్యకర్తలు ముందు ఉన్నవాళ్ల అటు ఇటు దూకుతూ ఇద్దరికీ మంచి ఉంటున్నారని అనుకుంటున్నారు. మండలంలోని గోదల్ గ్రామంలో బీఆర్ఎస్ కు షాక్ అని.. కాంగ్రెస్ లో చేరికలు అని హడావిడి చేస్తున్నారు. టిఆర్ఎస్ లో చేరికలు అనేది ఆలస్యం చేయకుండా మరుసటి రోజే తుమ్మంపేటలో కాంగ్రెస్కు షాక్ అంటూ టిఆర్ఎస్ లో చేరికలు అంటూ వాట్సప్ గ్రూపులలో నింపుతున్నారని అంటున్నారు. అనంతవరం బల్మూరు గోదల్ తుమ్మెద జీన్ కుంట మహదేవ్పూర్ పోలిశెట్టిపల్లి చెన్నారం రామాజీ పల్లి కొండనాగుల బాణాల గ్రామాలలో ఒకరిని మించి ఒకరు చేరికల కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఎవరు ఎన్ని రోజులు ఏ పార్టీలో ఉంటున్నారో తెలియక అయోమయంలో ప్రజలు పడిపోతున్నారని అంటున్నారు. అక్కడ చేరిన మరుసటి రోజే ఇక్కడ చేరుతుండడం పట్ల ఎవరు సానుభూతిపరులో ఎవరు ఇన్ఫార్మర్లు తెలియక అయోమయానికి గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. సానుభూతిపరులని ఇన్ఫార్మర్లని ఒకరిని మించి ఒకరు చెప్పుకుంటూ అవతలి పార్టీ బలహీనతలు చేస్తున్న ప్రచారం ఖర్చులు మద్యం పంపిన వంటి విషయాలు తెలుసుకునేందుకే కావాలని కొందరిని ఎంచుకుని ఆయా పార్టీలలో చేరికలు చేస్తున్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇలాంటి చేరికలు ఎమ్మెల్యే స్థాయి పోటీ అభ్యర్థులే ఇలాంటి ఒప్పందాలు చేసుకుని చేరికలకు శ్రీకారం చుడుతున్నారని అనుకుంటున్నారు. అభ్యర్థులు పార్టీల వారిగా తమ అనుచరులను ఎన్నుకొని ఇలా చేస్తున్నప్పటికీ ప్రజలకు అర్థం కాక అయోమయంలో ఉన్నామని అంటున్నారు. చిన్న చిన్న విషయాలను సైతం సోషల్ మీడియాలో ఇది వర్గాల అభ్యర్థుల ను పొగుడుతూ పెద్దవి చేస్తూ ప్రచారం చేస్తున్నారు సోషల్ మీడియా వారు. ప్రతిరోజు నియోజకవర్గంలోని అని వాట్సప్ గ్రూపులలో ఏదో ఒకరోజు చేరికలు అటూ పోటాపోటీగా వాట్సప్ గ్రూపులను హ్యాంగ్ చేస్తున్నారని వాపోతున్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు సైతం చేరికల పట్ల సానుభూతిపరులు ఇన్ ఫార్మర్ అంటూ వారి పట్ల జాగ్రత్త వహించాల్సి ఉందని ఎమ్మెల్యే బరిలో ఉన్న అభ్యర్థులు సైతం చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

రాహుల్ గాంధీ మీద విమర్శలు చేసే స్థాయి మంత్రికి లేదు

- పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ వినోద్ కుమార్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రాహుల్ గాంధీ మీద విమర్శలు చేసే స్థాయి మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు లేదని, కేవలం కేసీఆర్ దగ్గర మెప్పు పొందడం కోసం తన స్థాయిని మరిచి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతున్నాడని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర పర్యటన లో ఉన్న రాహుల్ గాంధీ కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతి, ప్రజల కు ఇచ్చిన హామీల అమలు గురించి మాట్లాడటం జరిగిందన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం సమయంలో తెలంగాణ ఇస్తే టీ ఆర్ ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తా అని కేసీఆర్ అనడం నిజం కాదా.... దళితుణ్ణి తొలి ముఖ్యమంత్రి చేస్తాను అని చెప్పి మాట తప్పిన విషయం నిజం కాదా... అనే విషయాల మీద రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే బీఆర్ఎస్ వాళ్లకు ఉలుకెందుకని అడిగారు.కేసీఆర్ కు ఆయన కుటుంబానికి నీతి, జాతి ఏమైనా ఉందా...అని వినోద్ కుమార్ ప్రశ్నించారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గొప్ప కుటుంబం రాహుల్ గాంధీదని అన్నారు.దేశ సమైక్యత కోసమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారని గుర్తు చేశారు.అధికారం లో ఉండి అక్రమ ఆస్తులు సంపాదించినా శ్రీనివాస్ గౌడ్ రాహుల్ గాంధీ మీద విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు.మీ ముఖ్యమంత్రి కూతురు లిక్కర్ కేసులో ఉన్న విషయం శ్రీనివాస్ గౌడ్ మర్చిపోయారా అని అడిగారు.రాహుల్ గాంధీ కుటుంబం గురించి మాట్లాడే నైతికత శ్రీనివాస్ గౌడ్ కు లేదని నీచమైన రాజకీయ నేతవు నువ్వు అని ఘాటుగా విమర్శించారు.దోచుకోని దాచుకునే నేతవు నువ్వు అని,2014,2018 ఎన్నికల లో నువు వేసిన అఫిడవిట్ చెబుతుందన్నారు. నిఆస్తులు ఎంత పెరిగావో చేప్పాలని తెలిపారు.అనునిత్యం అబద్దాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న ఎలాంటి విలువ లేని నాయకుడివి నువ్వు అని అన్నారు.ఈసమావేశంలో సిరాజ్ ఖాద్రి,సి బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలి



నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం వచ్చారు. గ్రామానికి చెందిన కర్ణాకర్ శంకర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ చర్యలు తీసుకోవాలని సామాజిక తనిఖీ బృందం డిఆర్పి, రవికి గ్రామస్తులు కరుణాకర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులకు రానటువంటి వారి పేర్లు మీద డిమాండ్ చేసి సుమారుగా 1 ,45 వేల రూపాయలు అక్రమాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు.ఉపాధి పనులు చేసిన కూలీలకు డబ్బులు రాలేదని, పనులు చేయని వారికి డబ్బులు డ్రా చేయడం, జరిగిందని పేర్కొన్నారు ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులు ఉపాధి పనులకు రాకుండా మాస్టర్ లో పేరు నమోదు చేసి డబ్బులు డ్రా చేసుకోవడం జరిగిందన్నారు పలుమార్లు అధికారుల దృష్టికి బాలకృష్ణపై ఫిర్యాదులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సామాజిక తనిఖీ బృందం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యమ ఉగ్రరూపం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఎన్నికల నగారా మోగింది
వాగ్దానాల వాగ్ధాటికి తెరతీసింది
ఓటరు విజ్ఞత అయోమయంలో విలవిల
ఎన్నెన్నో ఆర్భాటాలు, ఎన్నెన్నో అవహేళనలు
ఒకరి చేతిలో ఆభరణమైన సంక్షేమ జపమాల
అదే ఇంకొకరి నోట విషనాగు నాదస్వరం
వైరి వర్గాల వాదోపవాదాలు
కనుమరుగవుతున్న హేతువాద పునాదులు
సామాన్యుని మతిభ్రమింపజేసే మాయాజాలాలు
అత్యున్నత స్థాయిలో వల్లించే ప్రగతి ప్రబోధాలు
అధికారదాహమే అంతిమలక్ష్యమైన వృధానినాదాలు
కాదేది కవితకు అనర్హం.
కాదేది కపట మాటల కౌటిల్యం
బుకాయింపు,హుంకరింపుల హాలాహలం నేటిరాజకీయం
పరిహాసం పాలైన 'ఓటు' బ్రహ్మాస్త్రం
నోటుహస్తగతమై విలవిల్లాడే దుష్ట సంప్రదాయం
పరాయిరాజుల వంచనలకు బలైన ఒకనాటిభారతావని
ప్రాంతీయప్రలోభాల వేటలపాలైన నేటిదుస్థితి
కోట్లకు సీట్లపంపిణీ వేలంపాటల ప్రహసనాలు
వ్యాపార కేంద్రాలుగా మారిన క్షుద్ర రాజకీయాలు
ప్రగతిశీల రథచక్రాల పరుగుల వేగాలు
ప్రణాళికాబద్ధమైన అనూహ్యఆలోచనల ఆచరణలు
తెలంగాణ ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ ఫలాలు
విద్యుత్ వినువీధుల్లో విరజిమ్మిన పారిశ్రామికప్రవాహాలు
ధాన్యాగారాలైన ధనరాసుల ఉప్పెన
తెలంగాణం
బీడునేలల్లో మొలిచిన శతకోటి వసంతాలవెల్లువలు
వలసల వెతలన్నీ సిరులపంటల కథనాలు
మతిలేని పసలేని ప్రతిపక్షాల అరణ్య రోదనలు
ప్రతి గుండెను కదిలించజాలని నిష్ఫల ప్రయాసలు
ఎదురొడ్డి నిటారుగానిలబడగల ప్రజాభీష్ట ప్రభంజనం
బలిదానాల ఊపిరి మేల్కొలిపే ఉద్యమ ఉగ్రరూపం

కె.లక్ష్మణ్ గౌడ్,
లుంబిని
మహబూబ్‌నగర్
చరవాణి 9704930509

దేశవ్యాప్తంగా దళితులపై అత్యాచారాలను అరికట్టాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్



నవతెలంగాణ -జడ్చర్ల

దేశవ్యాప్తంగా దళితులపై అత్యాచారాలను అరికట్టాలి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జడ్చర్ల మండలంలోని మల్లె బోయిన్ పల్లి,గుట్టకాడిపల్లి , తంగళ్లపల్లి గ్రామాలలోసంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ. దేశంలో రెండోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రవ్యాప్తంగా దళితులపై అట్టడుగు వర్గాలపై మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు పెట్రేగిపోయాయని అందులో భాగంగా దేశానికి దిశా నిర్దేశం గా ఉన్న భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు పరం చేయడం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని గ్రామ గ్రామాన పట్టణంలో కూడా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి డిసెంబర్ 4న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారికి అందజేయనునట్లు ఆయన తెలిపారు .ఈ యొక్క కార్యక్రమం జయప్రదం కోసం క్షేత్రస్థాయిలో దళితులు, పేదలు రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జి ఆండాలు, యాదయ్య, జయరాములు ,తిరుపతయ్య ఆండాలమ్మ పాల్గొన్నారు.



రైతులకు సాగునీరు విడుదల చేయండి



నవతెలంగాణ - వనపర్తి

ప్యాకేజీ-29 క్రింద డీ 8 క్రింద కాలువలకు సాగునీటి విడుదల చేయాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు వి.సుబ్బయ్య యాదవ్ శుక్రవారం నాగర్ కర్నూల్ నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ తూడుకుర్తి గ్రామం నుండి రాంరెడ్డిపల్లి, గుండా చాకలిపల్లి, గోపాల్ పేట, రేమద్దుల మీదుగా రేపల్లెవాడ, సింగాయిపల్లి, రాజాపూర్, రేకులపల్లి, మొండితాండ, ఒప్పితాండ శాఖాపూర్ తో పాటు లాస్ట్ టెనెంట్ మాధవరావుపల్లి గ్రామం వరకు డీ-8 కాలువ ద్వారా నీళ్లు రావడం లేదని, సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి లాస్ట్ టేనేంట్ మాధవరావు పల్లి వరకు రైతులకు నీళ్ల పంటలు సాగు చేసుకుంటే విడుదల చేయడం లేదన్నారు. వేల ఎకరాల పంటల భూములు ఎండిపోతున్నాయన్నారు. కాబట్టి మాపై దయవుంచి డీ8 కాలువకు నుండి అధిక మొత్తంలో సాగునీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని కోరారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ చీఫ్ ఇంజనీర్ పార్థసారథి, నాగర్ కర్నూల్ జిల్లా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ లు స్పందిస్తూ ఈనెల 21న అధిక మొత్తంలో సాగునీటిని విడుదల చేస్తామని, రైతుల పంటలను కాపాడుతామని హామీ ఇచ్చారని తెలిపారు. సూపరింటెండెంట్ ను కలిసిన వారిలో రైతుసంఘం జిల్లా నాయకులు మైలారం బాలకృష్ణయ్య ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో బండారు, బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు.కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది, దీంతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిన పదివేల రూపాయలను, కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ డైరెక్టర్, పెంటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, వెంకట రాజయ్య, దర్గయ్య, అఖిల్, తిరుపతయ్య, నరసింహ, రాముడు, తదితరులు పాల్గొన్నారు

పగిడాల సౌజన్యకు డాక్టరేట్



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పగిడాల గోపాల్, అలివేలు దంపతుల కుమార్తె పగిడాల సౌజన్యకు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్ విభాగంలో డాక్టరేట్ ను ప్రదానం చేసింది. డా. పి. సౌజన్య గజ్వేల్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం. వి. రమణా రెడ్డి పర్యవేక్షణలో "సింథసిస్ అండ్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్ట్రక్చరల్, స్పెక్ట్రోస్కోపిక్, డైఎలక్ట్రిక్ అండ్ మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ నికెల్ - కోబాల్ట్ ఫెర్రైట్స్ ఫర్ ఎనర్జీ హార్వెస్టింగ్ అప్లికేషన్స్" అనే అంశంపై సిద్ధాంత గ్రంథం ను ఉస్మానియా యూనివర్సిటీ కి సమర్పించి పీ హెచ్ డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా సౌజన్యను వారి తల్లి దండ్రులు, బంధుమిత్రులు అభినందించారు. అనంతరం సౌజన్య మాట్లాడుతూ బెంగళూర్లో పీ హెచ్ డీ చేస్తుం డగా డిగ్రీ కళాశాలలో లెక్చరర్గా ఉద్యోగం రావడం తో అక్కడ వదిలేసి మళ్ళీ ఉస్మానియా యూనివర్సిటీ లో భౌతిక శాస్త్ర విభాగం లో పీ హెచ్ డీ అడ్మిషన్ పొందానన్నారు. పీ హెచ్ డీ లో భాగంగా ఉస్మానియా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, యూజీసీ ఇండోర్ సెంటర్ మరియు డీఎంఆర్ఎల్ హైదరాబాద్ వారి సహకారంతో ఫెర్రైట్స్ మీద పరిశోధన చేసి ఇంటర్ నేషనల్ జర్నల్స్ లో వివిధ పరిశోధనా పత్రాలను సమర్పించానని తెలిపారు. ఈ సందర్భంగా తనకు అన్ని విధాలుగా సహకరించిన డాక్టర్ పవన్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన బోధనానుభవం, బోధనా పటిమతో విద్యార్థుల, అధికారుల మన్ననలు చూరగొన్నట్లు తెలిపారు. ఎంతోమంది విద్యార్థులు ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో పి జి లో ప్రవేశం పొందడానికి కోచింగ్ ఇవ్వడంతో పాటు వివిధ రకాల బాధ్యతలను నిర్వర్తించినట్లు తెలిపారు. క్లిష్టమైన అంశాన్ని ఎంచుకొని పిహెచ్ డి పట్టా పొందడం పట్ల సహ అధ్యాపకులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తనకు పిహెచ్ డి చేసే అవకాశం కలిపించిన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కు, రిజిస్ట్రార్ కు , సిద్ధాంత గ్రంథం సమర్పించడంలో ప్రోత్సాహమందించిన భర్త విజయ్ కుమార్ కు, కుటుంబ సభ్యులకు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవ తెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఈదిగానిపల్లి గ్రామానికి చెందిన కావాలి బాల్ రాం (76) అనారోగ్యంతో మరణించారు. బాల్ రాం మృతికి టీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపిన తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలు శ్రీనివాస్, సీనియర్ నాయకులు డేవిడ్, కర్నెకోట బాలకిషన్ జీ, డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కాగుల రాములు యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు జెనిగెల శేఖర్ యాదవ్, అభిమన్యు యువ సేన మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్, ఎర్పుల వెంకటయ్య, తిరుపతి బండకాడి అఖిల్, బాలస్వామి, రామకృష్ణ, వెంకట్ రాం రెడ్డి, వెంకటయ్య గౌడ్ ,పవన్, రమేష్, మల్లేష్, గణేష్, రామనీ వెంకటేష్, భాగం మల్లేష్, నరేష్ సుంకు మల్లేష్, గొల్ల శేఖర్, కావాలి శేఖర్ కావాలి లక్ష్మయ్య , నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని గుండ్లపోట్లపల్లి గ్రామానికి చెందిన కాటేపాగ లక్ష్మయ్య(55) అనారోగ్యంతో మరణించారు. లక్ష్మయ్య(55) మృతికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగయ్య గ్రామ అధ్యక్షుడు ధార రమేష్, రాజాపూర్ మండల్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మడేమోని శ్రీను, వార్డు మెంబెర్ యాదయ్య, మాజీ వార్డు మెంబెర్ బ్రహ్మ చారి, రషీద్, రవి కుమార్, శ్రీకాంత్, కూమార్, నరేష్, విగ్నేష్, శ్రీను, లక్ష్మయ్య రమేష్, శివ,యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయ గోపుర నిర్మాణానికి దాతల కృషి

- రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి
- ఏఎంసి డైరెక్టర్ కిష్టారం మల్లేష్ గౌడ్

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాయపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయానికి ఆరున్నర లక్షలు వెచ్చించి ఆలయ గోపురం ఏర్పాటుకు ఇచ్చిన దాతలకు రాయపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.రాజాపూర్ గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొప్పెరి బచ్చిరెడ్డిని, అలాగే ఏఎంసి డైరెక్టర్ కిష్టారం మల్లేష్ గౌడ్ ని సంప్రదించడంతో...వారు ఇరువురు ముందుకు వచ్చి ఆరున్నర లక్షల రూపాయలు వెచ్చించి దుర్గామాత ఆలయ గోపురం నిర్మాణానికి కృషి చేశారు. శుక్రవారం ఈ ఆలయ ఆవరణలో పంచామృతాభిషేకం కార్యక్రమానికి హాజరైన ఆలయ దాతలు కొప్పెరి బచ్చిరెడ్డి, కిష్టారం మల్లేష్ గౌడ్ లను ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాయపల్లి గ్రామ సర్పంచ్ గంగాధర్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సిములు గౌడ్, గుమ్మడవెల్లి అచ్చయ్య, వనపర్తి నరహరి, వనపర్తి సత్తయ్య, ఆనంద్ గౌడ్, ఉదేష్ గౌడ్, వార్డు సభ్యులు యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ వింగ్ ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, లింగమయ్య గౌడ్, మల్లేష్ గౌడ్.మొగిలి యాదయ్య నవీన్ కుమార్ గౌడ్, లక్ష్మీకాంత్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కేశవులు గౌడ్, సందీప్ గౌడ్, తిరుపతయ్య గౌడ్ పాశం నర్సింలు, మణిశంకర్ గౌడ్, పవన్ పంతులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
2
వనపర్తి
శనివారం | అక్టోబర్ 21. 2023 | www.navatelangana.com

నేడు ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్



వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై మండల సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగు తుందని ఎంపీడీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు . మండలంలో ఆయా గ్రామాలలో 1 ,4, 2022 నుండి 31, 3, 2023 వరకు జరిగిన పనులపై తనిఖీ బృందం తనిఖీ బృందం సభ్యులు తనిఖీ చేశారు. శనివారంప్రొసిడెంట్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశంలో చర్చించడం జరుగు తుందన్నారు. ఎన్నికల నిబంధనలకు లోబడి సమావేశం నిర్వహించడం జరుగు తుందన్నారు. సమావేశానికి సమావేశానికి జిల్లా అధికారులు హాజరు కావడం జరుగుతుందన్నారు.

దేవరకద్ర అభివృద్ధి ఆలకే సాధ్యం : బీఆర్ఎస్

నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజవర్గ అభివృద్ధి కేవలం ఆల వెంకటేశ్వర్ రెడ్డికే సాధ్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి అన్నారు. మదనాపురం మండలంలోని నర్సింగపురం గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన ఏకైక నాయకుడు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అని తెలిపారు.మండల ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధికి కృషి చేశారన్నారు.కేసీఆర్ సారథ్యంలో అందరి మధ్యలో ఉంటూ సంక్షేమ పథకాలను అందించిన నేత ఆల వెంకటేశ్వర్ రెడ్డిని మూడో సారి కూడా బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం బిఆర్ఎస్ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయ కులు లక్ష్మణ్ రావ్, నరసింహ గౌడ్,రాజు, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



పెబ్బేరులో..

నవతెలంగాణ -రేవల్లి

వనపర్తి నియోజకవర్గంలో మళ్లీ మంత్రి నిరంజన్ రెడ్డిని " ఎమ్మెల్యేగా " భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సింగిల్ విండో చైర్మన్ రఘు అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం గడపగడపకు తిరుగు ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను, ఇంటింటికి వెళ్లి నేతలు వివరించామన్నారు. రానున్న రోజుల్లో మరింత విస్తరింప చేస్తామని ఓటర్లకు వివరిస్తూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై గలమెత్తి అధికార పార్టీని ఇరుకున పెట్టడంలో సఫలీకృతులు కావాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడి, ప్రజా విశ్వాసాన్ని ఓట్ల ద్వారా చూరగోనాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాం రెడ్డి మరియు ఎంపీపీ సేనాపతి, జడ్పీటీసీ భీమన్న, జానకి రాం రెడ్డి, సురేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, దొడ్ల రాములు, శంకర్ రెడ్డి. బంకల రవి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెబ్బేరు : ఎన్నికల సీజన్ ప్రారంభమైంది. అధికార టీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టింది. ముఖ్యమంత్రి నుండి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నుండి టిఆర్ఎస్ బీఫామ్ అందుకోవడంతో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పురపాలక కేంద్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోను టిఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని చేపట్టారు. మూడోసారి టిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి వనపర్తి లో గులాబీ జెండాను మరోసారి పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారు. పురపాలక పరిధిలోని ఐదు ఆరు వార్డులలో ప్రచారం నిర్వహించారు.పార్టీ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రి స్వామి, కౌన్సిలర్లు మాజీ మార్కెట్ చైర్మన్ జి బుచ్చారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు.

ప్రవీణ్ కుమార్ కు సన్మానం



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి పట్టణానికి చెందిన ధ్యానం ప్రవీణ్ కుమార్ 67 సార్లు రక్తదానం చేశారని జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ కాజా కుతుబుద్దీన్, బచ్చురాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయనకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ ఏర్పుల సుమిత్రమ్మ ఆర్యవైశ్య సహాయనిధి వైస్ చైర్మన్ కొండూరు మంజుల, వజ్రాల సాయిబాబా, వై వెంకటేష్, గౌతమ్ సాగర్, కటకం చందు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ మహిళా మృతి

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణానికి చెందిన వివాహిత శివ కావ్య (26) గురువారం రాత్రి గాంధీ ఆసుపత్రిలో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని సంబంధించి కావ్య తండ్రి కిషన్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం స్థానిక ఎస్సై నరేందర్ ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన శివ కావ్య వడ్ల భరత్ తో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగినది. వీరికి అన్విద్(4) సంవత్సరాల బాబు ఉన్నారు. అయితే గత కొంతకాలం నుండి వరకట్నం కోసం మానసికంగా శారీ రకంగా వేదించడమే కాకుండా , అతని కుటుంబ సభ్యులు మానసికంగా వేధించడం గురిచేసి దాదాపు నెల 15 రోజుల క్రితం శివ కావ్య గర్భవతి అయ్యింది. ఈ గర్భవతి ఇష్టం లేని భర్త ఏమో గుర్తు తెలియని అబార్షన్ మాత్రలు వేయించడంతో ఆమెకు అబార్షన్ జరిగినది. అది ఇన్ఫెక్షన్ గా మారడంతో ఆరోగ్యం క్షమించడంతో కర్నూల్ లోని కిమ్స్ హాస్పిటల్, హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి తర్వాత నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. గురువారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినది .ఈ విషయం పై శివ కావ్య తండ్రి కిషన్ జీ ఫిర్యాదు మేరకు శివ కావ్య భర్త భరత్ మరియు వారి కుటుంబ సభ్యులు వేణుగోపాల చారి, శారద, రజిత ,మమతా ,రవి, శేఖర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు.

గృహ ప్రవేశాలకు జెడ్పీటీసీ హజరు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన హరిజన్ బాలరాజు నూతన గృహ ప్రవేశ వేడుకలకు శుక్రవారం జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ మండల నాయకులతో కలిసి హజరయ్యారు.ఈ సందర్భంగా బాలరాజు దంపతులు జెడ్పిటిసి ప్రారంభించారు. అనంతరం నెల్విడి గ్రామంలో పలు గృహ ప్రవేశ వేడుకలో పాల్గొని పూజలు నిర్వచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,ఎంపిటీసిలు శరత్ రెడ్డి,కావలి రాములు, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,మదనాపురం, అజ్జకొలు గ్రామాల అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,శాంత మూర్తి,నాయకులు మిద్దె కరుణాకర్, బ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు.



ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ కాలనీలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహ కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బతుకమ్మ దేశానికి ఆదర్శమని మన సంస్కృతి సాంప్రదాయం కాపాడుకోవడంలో మహిళలకు తగినంత గౌరవం కల్పించాల్సిందేనని తెలిపారు. అదేవిధంగా మహిళల ఆత్మ గౌరవంతో బతకడానికి ఇంకా ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదంతో బతుకమ్మను జరుపుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల, ఉపాధ్యక్షురాలు కవిత, వార్డ్ కమిటీ మెంబర్స్ సుశీలమ్మ, శోభ, పార్వతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈవీయం , వీవీ ప్యాట్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ- వనపర్తి

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు వనపర్తి జిల్లాలో ఉపయోగించాల్సిన ఈవీయంలు, వీవీ. ప్యాట్ లను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కంప్యూటర్ ద్వారా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఇప్పటికే ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసుకోవడం జరిగిందని, ఇప్పటి వరకు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఉన్న ఈ.వి.యం లు మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయ్యాక రిటర్నింగ్ అధికారికి అప్పగించడం జరుగుతుందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఎన్నికల నిర్వహణకు 25 శాతం అదనంగా ఈ.వి.యం లను రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 453 కంట్రోల్ యూనిట్లు, 582 బ్యాలెట్ యూనిట్లు, 446 వి.వి. ప్యాట్ లు అందుబాటులో ఉండగా వాటిని కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి 25 శాతం అదనంతో కలుపుకొని 370 కంట్రోల్ యూనిట్లు, 370 బ్యాలెట్ యూనిట్లు 40 శాతం అదనంగా కలుపుకొని 415 వివి. ఫ్యాట్ లను రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. ఎన్నికల రోజున ఏదైనా సమస్య తలెత్తి ఈ.వి.యం లు పనిచేయని పక్షంలో లో వెంటనే ఏర్పాటు చేసేందుకు గాను అదనంగా 25 శాతం ఈ.వి.యంలు 40శాతం వీవీ ప్యాట్ లు అప్పగించడం జరుగు తుందన్నారు. రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్న ఈ.వి.యం ల జాబితాను రిటర్నింగ్ అధికారితో పాటు రాజకీయ పార్టీలకు ప్రతులను ఇస్తున్నట్లు తెలిపారు.రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, ఈ వి.యం నోడల్ అధికారి సుషిత, తహశీల్దార్ యాదగిరి, సి. సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులు బీజేపీ నుండి పి. శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నుండి ఎస్. వెనాచారి, ఎం.ఐ.యం నుండి యం. ఏ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని ఆపాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- భూముల ఆక్రమణలను ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ వనపర్తి

పాలస్తీనాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని, ఇజ్రాయెల్ పై హమాస్ మతిలేని దాడులను ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ఆపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ తీవ్రంగా ఖండించారు. స్థానిక సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడారు. ఇజ్రాయిల్ యుద్ధంలో ఇప్పటికే వేలాది మంది ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. అనేక మంది గాయాలపాలయ్యారని చెప్పారు. యుద్ధం ఇలాగే కొనసాగితే మరింత మారణహోమం జరుగుతుందన్నారు. ఐక్యరాజ్య సమితి వెంటనే జోక్యం చేసుకుని యుద్ధానికి ముగింపు పలకాలని కోరారు. ఇజ్రాయెల్‌లోని అత్యంత మితవాద నెతన్యాహు ప్రభుత్వం పాలస్తీనా భూములను విచక్షణా రహితంగా ఆక్రమించి వెస్ట్ బ్యాంక్‌లో యూదుల నివాసాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు, ఈ ఘర్షణకు ముందు, 40 మంది పిల్లలతో సహా 248 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్ అక్సా మజీద్ లో అక్రమంగా యూదులు ప్రార్ధన చేయడానికి ప్రయత్నించిన నాటి నుండి ఇజ్రాయెల్ ప్రభుత్వ హింస మరింత పెరిగిందన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ఇజ్రాయెల్ పై హమాస్ దాడి చేసిందని, హమాస్ దాడులను సాకుగా చూపి ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుద్ధం చేస్తున్నదని అన్నారు. అమెరికా ఇజ్రాయెల్ పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తూ పాలస్తీనా సమస్య పరిష్కారం కాకుండా అడ్డుపడుతున్నదన్నారు. నేడు యుద్ధానికి కాలుదువ్వుతున్నదని విమర్శించారు. ఐక్యరాజ్య సమితి పాలస్తీనా ప్రజల స్వస్థలం కోసం చట్టబద్ధమైన హక్కులను నిర్ధారించాలన్నారు. పాలస్తీనా భూభాగంలోని ఇజ్రాయెల్ అక్రమ స్థావరాలను, భూముల ఆక్రమణలను ఉపసంహరించుకోవాలన్నారు. రెండు దేశాలను గుర్తిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (%ఖచీూజ%) చేసిన తీర్మానాన్ని ఇజ్రాయెల్ అమలు చేసేలా ఐరాస చూడాలని అన్నారు. ఐరాస తీర్మానానికి అనుగుణంగా తూర్పు జెరూసలేంను పాలస్తీనా రాజధానిగా గుర్తించాలన్నారు. ఐరాస తీర్మానాన్ని అమలు చేయాలని అన్నారు. ఇజ్రాయెల్ యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని, యు ఎన్ తీర్మానం అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. యు ఎన్ భారత ప్రభుత్వంతో సహా అంతర్జాతీయ సమాజం చొరవ తీసుకొని పాలస్తీనా సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు దేవేందర్, రాజు, ఎం కృష్ణయ్య, వేణుగోపాల్, ఆర్ ఎస్ రమేష్,బాల్య నాయక్ పాల్గొన్నారు.

రావుల బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ - మదనాపురం

టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.ఈ సంధర్భంగా మదనాపురం మండలంలోని సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం,సీనియర్ నాయకులు జక్కుల నాగన్న యాదవ్ అధ్వర్యంలో మండల నాయకులు రావుల చంద్రశేఖరరెడ్డిని కలుసుకొని పార్టీలోకి వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. . అనంతరం దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. డైరెక్టర్ కుర్వ నరసింహులు,నాగేంద్రం నాయకులు రాజిరెడ్డి,జయచందర్, పరుషరామ్ రెడ్డి, వాకిట కృష్ణయ్య,వెంకటన్న,బుచ్చన్న, రాములు,వేణు తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికలకు మీడియా సహకరించాలి: ఎస్పీ



వనపర్తి : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను వనపర్తి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించేందుకు మీడియా తనవంతు సహకారం అందించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి కోరారు. శుక్రవారము ఉదయం ఎస్పీ కార్యాలయంలో సమావేశ హాల్లో వనపర్తి డి ఎస్ పి ఆనంద రెడ్డి తో కలిసి మీడియా సమావేశం నిరహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు మొత్తం 14 మండలాలు ఉండగా ఈ నియోజక వర్గానికి సంబంధించి ఏడు మండలాలు మాత్రమే ఉన్నాయన్నారు. జిల్లాలో 339 పోలింగ్ లొకేషన్స్ లో 541 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. 302 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 239 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇందులోనూ 150 ఆరు సమస్యాత్మక లొకేషన్ కేంద్రాలు, 183 నా సాధారణ లొకేషన్ కేంద్రాలను 53 మొబైల్ వాహనాలు పర్యవేక్షిస్తాయన్నారు. వనపర్తి జిల్లాకు మహబూబ్నగర్ నారాయణపేట గద్వాల అండ్ నాగర్ కర్నూల్ జిల్లాల సరిహద్దులు ఉన్నాయన్నారు. మన జిల్లాకు ఆంధ్రప్రదేశ్లోని నంద్యాల జిల్లాకు అనుసంధానం చేయబడిన వాటర్ బార్డర్ ఉందని తెలిపారు. జిల్లా సరిహద్దుల్లోని గోపాల్పేట మండలం బుద్దారం గండిలో ఒక చెక్ పోస్ట్, పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామం వద్ద మరో చెక్పోస్టు, పెద్దమందడి మండలం వెల్టూరు వద్ద మరో చెక్పోస్ట్, అమరచింత మండలం చిన్న కడుమూరు గ్రామం వద్ద చెక్ పోస్ట్ తో కలిపి నాలుగు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రం రూరల్ పరిధిలోని చిట్యాల గ్రామ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును డిస్ట్రిబ్యూటర్ సెంటర్ అండ్ స్ట్రాంగ్ రూమ్ గా ఏర్పాటు చేశామని తెలిపారు. పెబ్బేరు, ఆత్మకూరు పరిధిలో ఎం సి సి కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లా పరిధిలో ఇప్పటివరకు 67,36,390 రూపాయలను అక్రమంగా తరలిస్తుండగా సీజ్ చేశామనితెలిపారు. ఇందులో గురువారం వరకు 16,66,600 రూపాయలను సంబంధిత వ్యక్తులు తగిన ఆధారాలను చూపడంతో రిలీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎక్సైజ్ పరిధిలో 64 కేసులు నమోదయాయని తెలిపారు. 1271.25 లీటర్ల మద్యం సీజ్ చేశామని, 6,72,835 రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. 309 మంది బైండోవర్ కేసులు, 486 మందికి పైగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. అలాగే ఒకరిని బంధించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1084 ఆయుధాలు ఉండగా 171 ఆయుధాలను స్వాధీన పరుచుకున్నామన్నారు. 13 వాయిదాలను మాత్రం బ్యాంకు సెక్యూరిటీ కోసం కేటాయించామని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫ్ రిపోర్టర్లు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

- బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి



నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం శ్రీ సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు మండలం టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గం ఇంచార్జి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇదివరకు కాంగ్రెస్,బీజేపీ పార్టీలు చేసినది ఏమి లేదని పేర్కొన్నారు. నియోజకవర్గం ఈ ప్రాంతాల్లో ఆత్మకూరు ,అమర చింత మున్సిపాలిటీలు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా బీమా ప్రాజెక్ట్ ను పూర్తిచేస్తుకున్నమని, రెండు నేషనల్ హైవే రోడ్లను ఏర్పాటు, రైల్వే లైన్ ఏర్పాటు ,భీమా ప్రాజెక్ట్ ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందనీ పేర్కొన్నారు. అదేవిధంగా చిట్టెం రాంరెడ్డి నాకు ఎవరూ లేరని ఈ టీఆర్ఎస్ నా కుటుంబం గా భావిస్తున్నానని తెలిపారు. ఆత్మకూరు మండలంలో దాదాపు 3000 మందికి 87 లక్షల రూపాయలు నెలకు వస్తుందని, 2001 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే వచ్చే రోజుల్లో రాష్ట్రంలో 93 లక్షల మంది పేదవారికి బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మహిళా సంఘాలకు సొంత భవనాలు నిర్వహించ తలపెట్టినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో చిట్టెం రామ్మోహన్ రెడ్డి ని గతం కంటే రెండింతలు మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2014 ముందు ఉమ్మడి పాలమూరు జిల్లా వలసల జిల్లాగా పేరుగాంచినదన్నారు. ప్రస్తుతం 15 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సూర్యుడు లాంటి విద్యుత్ను అందిస్తున్నారని ,30 వేల కోట్ల రూపాయలు కరెంటు కోసం ఖర్చు పెడుతున్నారని పేర్కొన్నారు .మన పక్క రాష్ట్రమైన కర్ణాటకలో కరెంటు రైతు బంధువులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రంలో పింఛను ?800గా ఇస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం 2000 రూపాయల నోట్ల రద్దుతూ దేశంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురి చేసిందని పేర్కొన్నారు. దాదాపు 1000 మంది కూలీలు చనిపోయారని, 73 లక్షల మందికి ఉపాధి కూలిపోయి 5 కోట్ల నష్టం దేశానికి జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి సభ్యులు చిత్తం సుచరిత,మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రాజ్ కుమార్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి కౌన్సిలర్లు జడ్పిటిసి శివరంజని, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, శ్రీనివాసులు పిఎసిఎస్ అధ్యక్షులు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, గ్రామాల గ్రామ సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవాలకు 20 వేల విరాళం

నవ తెలంగాణ -రేవల్లి



మండలం నాగపూర్ గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గ మాత ఉత్సవాలలో అంగరంగ వైభవంగా దాతల సహకారంతో గ్రామంలో వేడుకలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగుతున్న ఉత్సవాలకు మరియు పెద్దల్నీ, పిల్లల్నీ అందర్నీ కోలాట కళారూపంలో అలరించిన నృత్యాలు భక్తులను విరామ సమయాల్లో రాత్రి పూట పొద్దు పోయే వరకూ చేస్తూ ఉంటారు కాబట్టి వారికి శుక్రవారం మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి,మాజీ ఎంపీపీ మేఘారెడ్డి 20వేల రూపాయలను అమ్మవారికి విరాళంగా పంపించారు. నాగపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి సుల్తాన్ మరియు వేణుగోపాల్, ప్రతాప్ రెడ్డి, చెన్నకేశవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డి మల్లయ్య, యూత్ ప్రెసిడెంట్ కార్తీక్ రెడ్డి, యువకులు సుభాహన్, చంటి, రాజేష్ రెడ్డి, నాగరాజు, డి శివ, మధుకర్ రెడ్డి, రామ చారి పాల్గొన్నారు.



'క్రీడాకరులు ఉన్నత స్థాయికి చేరాలి'

వెల్దండ : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువతి యువకులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని కుప్పగండ్ల పాలసీతలీకరణ కేంద్రం అధ్యక్షులు శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేస్లి తండాలో తుల్జా భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. పోటీలలో గెలుపొందిన మొదటి విజేత ఎల్లమ్మ రగాపుర్ తండా టీంకు రూ.20వేల నగదు బహుమతినీ, షీల్డ్‌ను అందజేశారు. అలాగే ద్వితీయ విజేత కేస్లి తండా టీంకు రూ.10వేల నగదు బహుమతి, షీల్డ్‌ను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, నిర్వాహకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలి



కొల్లాపూర్ : పశు సంవర్ధక శాఖలో గత 30ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న తనను సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని కొల్లాపూర్ ఏరియా పశుసంవర్ధక శాఖలో కాంట్రాక్టు అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న ఉప్పరి పోతుల వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గతంలో సీఎం కేసీఆర్ శాసనసభలో ప్రకటించిన విధంగా కాంట్రాక్టు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న తన సర్వీసును క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. తన ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలని గతంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, ఎంపీ పోతుగంటి రాములుకు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి వినతిపత్రాలు ఇచ్చానని తెలిపారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



అచ్చంపేట రూరల్ : పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చారు. పద్మశాలి మహిళలు 108 రకాల పిండి వంటలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్, అమ్రాబాద్ జడ్పీటీసీ సభ్యురాలు చిక్కుడు అనురాధ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పద్మశాలి మహిళలతో కలిసి అమ్మవారికి వడిబియ్యం పోశారు. పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో అనురాధను ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన పద్మశాలి మహిళ సంఘం కమిటీ సభ్యులను, బంగారు నంది అవార్డు గ్రహీత దాసుపత్రి శకుంతలకు అనురాధ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గార్లపాటి శ్రీనివాసులు, సునీత, రఘురాం, శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, వనం వేణు, గుజ్జరి నర్సింహ, మహిళ సంఘం అధ్యక్షురాలు కర్నాటి నిర్మల, శ్రావణి, శకుంతల, గీత, కల్యాణి, బాలకిష్టమ్మ, జంగమ్మ, తిరుపతమ్మలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బూత్ కమిటీ ఎన్నిక



బిజినేపల్లి : మండలంలోని గుడ్లనర్వ గ్రామంలో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కూచికుల్లా రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ బూత్ కమిటీ ఎన్నుకున్నారు. 101 బూత్‌కు లేట్ల మనోహర్, 102 బూతుకు గొల్ల పర్వతాలు, 100 బూతుకు దేవుల నాయక్ ఎన్నుకున్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అదేవిధంగా కాంగ్రెస్ ఆరు స్కీముల గురించి ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మండల నాయకులు దేవరకొండ రామచందర్, అల్లిపురం వెంకటస్వామి, కారకొండ బాలరాజు, లక్ష్మీకాంతారావు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, ప్రధాన కార్యదర్శి సంజీవ, కిసాన్ మేళా మండల అధ్యక్షులు రామగళ్ళ, మన్యం, పద్మ, శీను, చెట్ల బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అధికార పార్టీకి పట్టవా



బిజినేపల్లి : ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో కానీ దేశంలో కానీ ఎన్నికల నియమావళి ప్రతిపార్టీకీ ఒకే విధంగా ఉంటుంది. కానీ బిజినేపల్లి మండలంలో గుడ్లనర్వ గ్రామంలో అధికార పార్టీకి అది మినహాయింపుగా ఉంటుంది. ఇక్కడ గ్రామపంచాయతీ సిబ్బంది అధికార పార్టీ అండదండలతో బొడ్రాయి దగ్గర ఉన్న డీఎస్పీ, కాంగ్రెస్ దిమ్మలను సున్నం వేసి బీఆర్ఎస్ పార్టీ దిమ్మెకు సున్నం వేయడం వదిలేసారు. దీనిపై గ్రామ యువత, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. దీంతో ఎన్నికల నియమావళి కొత్తగా తెచ్చిన సి విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయికి ఫిర్యాదు చేసిన అధికార పార్టీకి ఎన్నికలలో వివక్షత చూయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం



వంగూరు : గత రెండు రోజులుగా దసరా సందర్భంగా శ్రీశైలంలో తన తండ్రి సిలివేరు మల్లప్ప జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సీపీఐ జిల్లా నాయకులు సిలువేరు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీశైలంలో రెండు లేక మూడు సార్లు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శివరాత్రి సందర్భంగా నడిచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నామన్నారు. తన తండ్రి మల్లప్ప జ్ఞాపకార్థంతో 13 సంవత్సరాలుగా ఇలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్నానని తెలిపారు. దసరా సందర్భంగా ఉచిత మందులతో పాటు బట్టలు కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సత్రం నిర్వాహకులు శ్రీధర్, కృష్ణ పాల్గొన్నారు.

కదలని కాల్వ పనులు..?

◆ పడవలో వస్తా.. వ్యవసాయ సాగుకు సున్నా !

నవతెలంగాణ-ఉప్పునుంతల

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ మిషన్ ద్వారా కరువు ప్రాంతంగా ఉన్న పాలమూరు అచ్చంపేట నియోజకవర్గంలో బీడు భూములకు సాగునీరు అందించేందుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సాగునీరు అందించాలరని 90శాతం కాలువల పనులు పూర్తి చేస్తూ పులిజాల వరకు వచ్చి ఆగింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం పది సంవత్సరాలు కావోస్తున్న కాలువ పొడిగింపు ఏమాత్రం ముందుకు సాగలేదు. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ కాలువల పొడిగింపు నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ ప్రభుత్వంపై పలుమార్లు రైతులకు అండగా ఉండి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాడు. కాల్వ పొడగింపుపై ఏళ్లు గడుస్తున్న పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలు దగ్గరకు వస్తున్న కొద్ది





గువ్వల బాలరాజు ఉప్పునుంతల మండలం పరిధిలో తూర్పు గ్రామాలకు బీడు భూములకు కాల్వ పనులు ప్రారంభించారు. రాయిచెడు, పిరాట్వానిపల్లీ, పిరాట్వానిపల్లీ తండా, లతీపూర్, గువ్వల్లోనిపల్లి, పెనిమిల్ల గ్రామాల వరకు కాలువ పొడగింపు పనులు ఏమాత్రం పూర్తి కాలేదు. రాయిచెడు గ్రామ పరిధిలో 100మీటర్లకే పరిమితమైన కాలువ పనులు. పిరాట్వానిపల్లీ గ్రామ పరిధిలో ఒక కిలోమీటర్, పెనిమెల్ల రెండు కిలోమీటర్లు మేరా వరుస క్రమంలో తీయకుండా అక్కడక్కడ కాలువలు తీసినట్లు తెలుస్తోంది. కాల్వకు గురవుతున్న భూమి యజమానులు ఒకరు ముందుకు ఒకరు వెనక్కి భూములు కోల్పోతున్న రైతులు తమకు మార్కెట్ రేటు ఇవ్వడం లేదని కొందరు వెనకడిగేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామల ప్రజలు రైతులు కాలువలు పూర్తి అయ్యేనా ఎప్పుడు నీళ్లు వచ్చేది ఎప్పుడు అంటున్నారు. ఎన్నికల ఓట్ల కోసమేనా అక్కడక్కడ కాల్వ తవ్వకాలని చర్చించుకుంటున్నారు.

గువ్వలవి
ఒట్టి మాటలు.. నీటిపై రాతలే, కేసీఆర్
పాలనలో పడకేసిన కాలువలు, బీఆర్ఎస్
ప్రభుత్వంపై రైతులు తీవ్ర అసంతృప్తి గత కాంగ్రెస్
ప్రభుత్వంలో 90శాతం కాలువలు పూర్తి బీఆర్ఎస్ సర్కార్
రావడంతో గ్రహణం కాల్వ నీళ్లల్లో పడవల వస్తానని ఎమ్మెల్యే వివిధ
గ్రామాల ప్రజలకు గత ఎన్నికలలో హామీ నీళ్లు వస్తే 8వేల ఎకరాలకు లబ్ధి,
ఉప్పునుంతల మండల తూర్పు గ్రామాలకు కొత్తగా ఒక గుంటకు సాగునీరు
లేదు. ఈ ఏడాది వర్షాలు లేక ఎండిపోయిన పత్తి పంటలు, నష్టపోయిన
రైతులు వేరుశనగ పంటతోనైన అప్పుల నుంచి బయటపడవచ్చు అని
రైతుల ధీమా, చిత్తకార్తిలో వేరుశనగ విత్తుక్కునే సమయం వచ్చిన
వర్షాలు లేక తోచని స్థితిలో రైతులు, అడుగంటిన భూగర్భ
జలాలు, తగ్గిన వ్యవసాయ బోర్లు, బావులు,
ప్రత్యామ్నాయంగా కవర్ గుంతలు ఏర్పాటుతో
రైతులపై 45వేలు మరింత పెనుబారం.

సాగుకు ఏమాత్రం నోచుకోలేదు..



బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు గడుస్తున్న తూర్పు ఐదు గ్రామాల రైతులకు పంటలకు సాగుకు ఏమాత్రం నోచుకోలేదు. ఈ హామీలు నెరవేరకముందే కొత్త హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతు అచ్చంపేట నియోజకవర్గం ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలలో గెలవాలని అబద్ధలు ఆడుతున్న గువ్వల బాలరాజును నమ్మరు. గువ్వలను ఇంటికి పంపడం ఖాయం.

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.మల్లేష్

ఈవీఎం, వీవీ ప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

◆ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఎన్నికల కోసం ఉపయోగించాల్సిన ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసి, రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల సమక్షంలో ఆయా నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములకు తరలించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కంప్యూటర్ ద్వారా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. అనంతరం జిల్లా ఈవీఎం గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలను ర్యాండామైజేషన్ ప్రకారం కేటాయించిన నెంబర్ల ఈవీఎంలను ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఇప్పటికే ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసుకున్నామని, ఇప్పటి వరకు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఉన్న ఈవీఎంలు మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయ్యాక రిటర్నింగ్ అధికారికి అప్పగించామన్నారు. నాగర్‌కర్నూలు 81 నియోజకవర్గంలో 259 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఎన్నికల నిర్వహణకు 25శాతం అదనంగా కంట్రోల్ యూనిట్లు 323, బ్యాలెట్ యూనిట్లు 323, వీవీ ప్యాట్లు 40శాతం అదనంగా 362 వీవీ ప్యాట్లను, అచ్చంపేట 82 నియోజకవర్గంలో 265 పోలింగ్ కేంద్రాలు ఉండగా 25శాతం అదనంగా 331 కంట్రోల్ యూనిట్లు, 331 బ్యాలెట్ యూనిట్లు, 40శాతం అదనంగా వీవీ ప్యాట్లు 371, కొల్లాపూర్ 85 నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు ఉండగా 25శాతం అదనంగా కంట్రోల్ యూనిట్లు 336, బ్యాలెట్ యూనిట్లు 336, 40శాతం అదనంతో 376 వీవీ ప్యాట్లతో సహా ఈవీఎంలను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1306 కంట్రోల్ యూనిట్లు, 1664 బ్యాలెట్ యూనిట్లు, 1307 వీవీ ప్యాట్‌లు అందుబాటులో ఉండగా వాటిని కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి 25 శాతం అదనంతో కలుపుకొని కంట్రోల్ యూనిట్లు, 990 బ్యాలెట్ యూనిట్లు 990, 40శాతం అదనంగా కలుపుకొని వీవీ ప్యాట్‌లను 1109 నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల రోజున ఏదైనా సమస్య తలెత్తి ఈవీఎంలు పనిచేయని పక్షంలో వెంటనే ఏర్పాటు చేసేందుకు గాను అదనంగా 25శాతం ఈవీఎంలు, 40శాతం వీవీ ప్యాట్‌లు అప్పగిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారులు అప్పగిస్తున్న ఈవీఎంల జాబితాను రిటర్నింగ్ అధికారితో పాటు రాజకీయ పార్టీలకు ప్రతులను ఇస్తున్నట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు తమకు అప్పగించిన ఈవీఎంలను అత్యంత పకడ్బందీగా బందోబస్తు మధ్యన తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు నూతన మార్కెట్ యార్డులో, కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు పీజీ కాలేజీలో, అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు జేఎంజే పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో భద్రపరచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్, నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, ఈవీఎం నోడల్ అధికారి కే.సీతారామారావు, సి.సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, ఎలక్షన్ డీటీ రఘు, రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఆర్ఎస్ నుండి వెంకటయ్య, బీజేపీ నుండి రాజవర్ధన్ రెడ్డి, టీడీపీ నుండి బాలకృష్ణ, వైయస్ఆర్‌సీపీ తెలంగాణ ఎండి.హుస్సేన్, సీపీఐ నుండి శివశంకర్, ఆయా నియోజకవర్గాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



హైట్రిక్ సాధించుటకు మీరందరు కృషి చేయాలి : ఎమ్మెల్యే

◆ ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-వంగూరు

హైట్రిక్ సాధించుటకు మీరందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి, కోనేటిపూర్, గాజరా, నిజాంబాద్, ఉమాపూర్, ఉప్పలపాడు గ్రామాలలో గడప గడప



తిరుగుతూ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. చౌదర్పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను చూసి జనాలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఈరోజు సంతోషంగా ఉన్నారంటే కల్యాణ లక్ష్మీ, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్టు, ఇంటింటికీ నల్ల, 24గంటల విద్యుత్తు వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ చెంతకు చెందుతున్నారన్నారు. హైట్రిక్ సాధించుటకు మీ అందరి కృషి ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు వేముల శిరీష, పార్వతమ్మ, పద్మమ్మ, బాలస్వామి, అంజి, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, పీఏసీఎస్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, మంద రాజేందర్ రెడ్డి వెంకటేశ్వరరావు మాజీ మండల అధ్యక్షుడు గణేష్ రావు, నరేందర్ రావు, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్, ఆనంద్ రెడ్డి, పుల్లయ్య, జంగయ్య, కాంపల్లి మల్లేష్, తవిటి నాగేష్, దేవా, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతకమ్మ : ఎంపీపీ

వెల్దండ : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకగా నిలుస్తుందని ఎంపీపీ విజయ, వైస్ ఎంపీపీ శాంతి అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సునీత, సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డిలతో పాటు కార్యాలయ సిబ్బంది, 0పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఆటలు అడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ప్రతిరోజు చేరికలు



ఉప్పునుంతల : కాంగ్రెస్‌లో ప్రతిరోజు చేరికలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని గువ్వలోనిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ జాడ గల్లంతు గువ్వలోనిపల్లి గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్, గ్రామ యువకులు, మహిళలు, రాయిచెడ్ గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు వార్డు మెంబర్లు, బీజేపీ పార్టీ యువకులు 20మంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నాయకుడు, అచ్చంపేట అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.వంశీకృష్ణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, జెడ్పిటిసి ప్రతాపరెడ్డి, ఎంపీపీ నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజలకు రాజకీయ అన్యాయం..



వెల్దండ : ముదిరాజ్ కులస్తుల ఆత్మ గౌరవం దెబ్బతీసే విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు కేటాయించడంలో బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ముదిరాజ్ మండల మహా సభ అధ్యక్షుడు బాదేపల్లి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో త్వరలో ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవ సమావేశం నిర్వహించి మా నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర శ్రీనివాస్ ముదిరాజ్, మండల ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, మండల ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి శంకర్ ముదిరాజ్, మండల ముదిరాజ్, కోశాధికారి చంద్రయ్య ముదిరాజ్, మత్స్యకార సొసైటీ డైరెక్టర్ పుట్ట యాదయ్య, బొక్కల శేఖర్, నాయకులు పరేషా పాల్గొన్నారు.



విద్యార్థులు క్రీడాల్లో ప్రతిభ చాటాలి

బిజినేపల్లి : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువుతో పాటు క్రీడా ల్లో ప్రతిభ చాటాలని ప్రొఫెసర్ జయశంకర్ దక్షిణ తెలంగాణ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని వ్యవ సాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈనెల 17 నుంచి 19 వరకు జగిత్యాల జిల్లాలోని పొలాసలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను శుక్రవారం ఆయన అభినందించి మాట్లా డారు. జావలీన్ త్రో, లాంగ్ జంప్, 100, 200 మీటర్ల పరుగు పందెం, షటిల్, బాడ్మింటన్, రిలే పరుగు పందెం పోటీలతో పాటు సాంస్కృతిక పోటీల్లోను ఉత్తమ ప్రతిభ కనబర్చి మెడల్స్ గెలుచుకోవడంతో పాటు ఓవరాల్ చాంపియ న్షిప్ బాలురు గెలుపొందారని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణి తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పరిశోధన స్థానం వ్యవసాయ శాస్త్రవే త్తలు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

బీసీల రాజ్యాధికార కల నెరవేర్చడానికి ధర్మసమాజ్ పార్టీ



కందనూలు : బీసీల అభ్యున్నతికై, బీసీల రాజ్యాధికార కల నెరవేర్చడానికి ధర్మ సమాజ్ పార్టీ, డాక్టర్ విశారదన్ మహరాజు కృషి చేస్తున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అరవింద చారి అన్నారు. శుక్రవారం డాక్టర్ సిహెచ్ విశారదన్ మహరాజ్ సమక్షంలో ధర్మ సమాజ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అరవింద చారి మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికై, బీసీల రాజ్యాధికార కల నెరవేర్చడానికి ధర్మ సమాజ్ పార్టీ, డాక్టర్ విశారదన్ మహరాజు కృషి చేస్తున్నందువల్ల ఆ సిద్ధాంతాలు నచ్చి నేను ధర్మసమాజ్ పార్టీలో చేరుతున్నట్లుగా పొలిటికల్ చేసి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు అరవింద చారి ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న తెలంగాణలో జరగబోయే ఎలక్షన్లు రెడ్డి, వెలమలకు వర్సెస్ బీసీలకు అన్నట్లుగా జరుగుతున్నాయని, బీసీల ఆత్మగౌరవానికి, రెడ్డి, వెలమల అధికార దాహనికి జరుగుతున్న ఎన్నికలుగా ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ ధర్మమే ధర్మ సమాజ్ పార్టీ లక్ష్యమని, మహనీయులైన పూలే, అంబేద్కర్, కాన్షిరాముల ఆశయం కోసం జీవితాంతం విశారదన్ మహరాజ్ వెంబడి నడుస్తానని తెలిపారు. బీసీలు అధికారంలోకి రావడానికి నిరంతరం కృషి చేస్తున్న పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అన్నారు. రానున్న రోజులలో డాక్టర్ విశారదన్ మహరాజు, ధర్మ సమాజ పార్టీ నిర్ణయిస్తే నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేయడానికి సిద్ధమేనన్నారు.

కొల్లాపూర్ నియోజకవర్గ

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా జగదీశ్వర్ రావు



కొల్లాపూర్ : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అధ్యక్షుడు జోగి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చింతలపల్లి జగదీశ్వర్ రావు చేరారు. ఈ సందర్భంగా జోగి రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ కాంగ్రెస్ నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరిన చింతలపల్లి జగదీశ్వర్ రావును ఆహ్వానిస్తూ, కొల్లాపూర్ నియోజకవర్గంలో సింహం గుర్తుకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు కొనసాగించడానికి ముందుకొచ్చిన చింతలపల్లి జగదీశ్వర్ రావును కొల్లాపూర్ అసెంబ్లీ నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా మొదటి అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బీఫామ్ అందజేసినట్లు ఆయన తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను నెరవేర్చాడానికి, చింతలపల్లి జగదీశ్వర్ రావుని కొల్లాపూర్ అసెంబ్లీ నుండి గెలిపియాలని నియోజకవర్గ ప్రజలకు కోరారు.

వ్యవసాయంలో నూతన పద్ధత్తులు అవలంభించాలి



తాడూరు : నూతన పద్ధతులు సాంకేతిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలని డాక్టర్ పుష్పవతి అన్నారు. మండల పరిధిలో ఐతోల్ రెయిన్బో స్కూల్లో శుక్రవారం కేవీకే పాలెం ఆధ్వర్యంలో రావేప్ అగ్రికల్చర్ బీఎస్సీ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో కిసాన్ మేళలో నిర్వహించడం జరిగింది కార్యక్రమానిక ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.పుష్పావతి వ్యవసాయ కళాశాల అసోసియేటివ్ ధీమ్ కేవీకే కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు శైలు, శంకర్, జ్యోత్స్న, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో వ్యవసాయంలో నూతన పద్ధతులను, సాంకేతిక పద్ధతులను అవలంబించాలని తెలిపారు. రైతులందరూ సమయానుసారంగా వ్యవసాయం, అనుబంధ రంగంలో ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులుకు కేటాయించిన గ్రామాల్లో రైతులతో మేమేకమై వ్యవసాయంలో లోటుపాటులను క్షేత్రస్థాయిలో సాంకేతిక పద్ధతులపై ప్రదర్శన ఏర్పరిచి రైతుల అవగాహన తీసుకొచ్చారు అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు శివప్రసాద్, దీపక్, గ్రామ పెద్దలు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి



గట్టు : బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలూరు గ్రామంలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో బాగంగా ఎమ్మెల్యే తనయుడు ముందుగా ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ఇంటింటికీ కృష్ణన్న ప్రచారయాత్ర ప్రారంభించారు. గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. సీఎం కేసీఆర్ పేదలకు అనేక సంక్షేమ పథకాల అందజేస్తుండడంతో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు. రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జె.విజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బీలకంటి రాములు, సర్పంచ్ కురువ మల్లమ్మ , ఎంపీటీసీ ఆనంద్‌గౌడ్, ఉపసర్పంచ్ వీరేష్, గట్టు మండల సర్పంచులు, ఎంఎటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, అంగడి బసవరాజ్, రామ్ బజారి, బల్గేర రామకృష్ణ నాయుడు, వీరేష్ స్వామి, రాము శివయ్య, ఈరన్న మాల తిమ్మప్ప, నరసన్న గౌడ్, వీరేష్, వెంకటేష్, మాల తిమ్మప్ప, భజరన్న, సురేష్, గోపాల్, బసప్ప,బాలు, నవీన్, గోవిందు, నర్సింహులు,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తాం..

- గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



గట్టు : కాంగ్రెస్ పార్టీని ఆదరించండి అభివృద్ధి చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత అన్నారు. శుక్రవారం మండలంలోని అంతంపల్లి, చిన్నోనిపల్లి గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఎన్నికలు రావడంతో ప్రతి ఇల్లు తిరగడం మొదలుపెట్టారు.. కానీ గృహలక్ష్మి, దళిత, బీసీ, మైనారిటీ బంధు అనే పథకాలు మీద ఎవరికి ఇవ్వాలో అనే నిర్ణయం తీసుకునేటప్పుడు ఇలా మీ అందరిని పిలిచారా.. ఒక్కసారి ఆలోచించండని అన్నారు.ఆ రోజుల్లో కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు దక్కాలంటే అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని అన్నారు. అంతంపల్లి, చిన్నోనిపల్లి గ్రామ పంచాయతీల ఓటర్లు ఈ రాష్ట్రంలో రైతుల రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ , ఆరోగ్యశ్రీ , వడ్డీ లేని డ్వాక్రా రుణాలు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలు చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బహుజన బిడ్డగా వచ్చిన అంతంపల్లి, చిన్నోనిపల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, గట్టు కృష్ణమూర్తి,సత్యనారాయణ, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, వెంకటస్వామిగౌడ్, మాచర్ల లక్ష్మణ్, అంతంపల్లి ఆంజనేయులు, రాములు, గోవింద్, శివ, చిన్నోనిపల్లి, వీరేష్, చరణ్ గౌడ్, హన్మంతు, గోవింద్, వెంకటన్న, ఇందువాసి వసంత్, గురుపద, రమేష్, బోయల గుడ్డెం ఓంకార్, రవికుమార్ గౌడ్, రజాక్, యుగేందర్ రెడ్డి, ఏఫోన్, రాజు, శేఖర్ గౌడ్, గిరి ఆచారి, ప్రకాష్ గౌడ్, ఆనంద్, బల్గేర బజారన్న, చాగదోణ విజయ్, మల్లంపల్లి సురేష్, తిమ్మప్ప. నల్లన్న, నరేష్, కొత్తపల్లి సల్వాప్ప, రామాంజనేయులు, మిట్టదొడ్డి రాజు, అంబేద్కర్, ప్రభుదాసు, చింతలకుంట జనాన్, భీమేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : త్వరలో జరిగే శాసన సభ ఎన్నికలకు సంబంధించి మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శుక్రవారం ఐ డీ ఓ సీ వీడియో కాన్ఫరెన్సు హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించిన స్ట్రాం రూమ్ నందు ఉనటువంటి కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు , వీవీ ప్యాట్ల మొదటి రాండమైజేషన్ నిర్వహించారు. ప్రక్రియ పూర్తి చేసి స్క్రీన్ ద్వారా చూంచారు. మూడు రౌండ్లు పూర్తయిన తర్వాత ఫైనల్ చేస్తామన్నారు. జిల్లా లో రెండు నియోజక వర్గాలు గద్వాల మరియు ఆలంపూర్ నియోజక వర్గాలకు అల్లాట్ చేస్తా మన్నారు. మొదటి రాండమైజేషన్ పూర్తి అయిన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌ల జాబితా రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, ఆర్ డీ ఓ చంద్రకళ, తహసీల్దార్ నరేందర్, సీ సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



క్రిష్ణ : తెలంగాణ రాష్ట సరిహద్దున ఉన్న కృష్ణ చెక్‌పోస్ట్ వద్ద ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుంచి రాష్ట్రంలోకి వచ్చిన కారులో నాలుగు మద్యం బాటిళకలను గుర్తించి ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రాజ్యలక్ష్మి తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు, పట్టుబడిన మద్యం దాదాపు రూ.4 వేలు రూపాయలు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ తనిఖీలో రాజేష్, సతీష్ వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

30 వరకు ఓటర్ నమోదు చేసుకోండి

- తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ఉండవల్లి : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకు అవకాశం ఉందని స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు . మండలంలోని దూర ప్రాంతాల్లో ఉండి వలస కూలీలు సైతంనమోదు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బతుకమ్మ సంబురాలు



ఉండవల్లి : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా బతుకమ్మ సంబురాలు నిర్వహించడం అన్నవాయితీ. శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి స్కూల్ ,కాలేజ్ లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబురాలకు ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన హాజరై బతుకమ్మను ఎత్తుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలేజీ మేనేజ్మెంట్ ఏ. మురళీధర్ రెడ్డి , అధ్యాపక బృందం , విద్యార్థినీ, విద్యార్థులు బతుకమ్మ ఆడారు. కళాశాల ఆవరణలో ఆట, పాటలతో బతుకమ్మ ఉత్సవాలను జయప్రదం చేశారు.

మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళల సంక్షేమానికి బీఆర్ఎస్ పాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పట్టణంలో (పిల్లిగుండ్ల) 7వ వార్డు కి చెందిన మహిళలు తమ వార్డునీ స్థానిక ఎమ్మెల్యే చోరువతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అమలు చేయడంతో కృతజ్ఞతగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వివిధ గ్రామల్లోని మహిళా సంఘాలు బండ్ల జ్యోతి, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళకు సైతం ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం తీసుకువచ్చింది కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు తొందర ప్రజలలోకి వెళ్లడానికి అంగన్ వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్ ల కృషి ఎంతో ఉందని, అందుకే సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో కొన్ని అంగన్ వాడీల ద్వారా కూడా ప్రజలకు అందుతున్నాయని అన్నారు. మహిళలకు, యువతకు దిశా యాప్‌పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ దిశ యాప్ ఆవశ్యకతను వివరించారు. స్మార్ట్ ఫోన్స్‌లో యాప్ రిజిస్ట్రేషన్ చేయించి ఆపద సమయంలో దిశాకు ఎస్ఓఎస్ బటన్ ఉపయోగించి తక్షణమే పోలీసుల సహాయం ఎలా పొందాలో మహిళల రక్షణ కోసం దిశా యాప్ విశిష్టతపై అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీ తో మళ్లీ సీఎం కేసీఆర్‌ని , తనను ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మహిళలు ఖైరున్ బీ, మాసుం బీ, వడ్డే మహేశ్వరి, రాములమ్మ , సోమేశ్వరమ్మ , మహేశ్వరి , సౌమ్య , సుమలత , సుబ్బమ్మ , నాగలక్ష్మి , లక్ష్మీదేవి, షహీన్, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, రేణుక, మీనాక్షి ,మున్ని , కర్నూల్ పద్మ , మేఘన, జోష్ణవి , మద్దమ్మా , పాపమ్మా అవ్వ, జిబేధ , నాగరత్నమ్మ, రేఖ , శాంతమ్మ , సునీత , గౌరమ్మ పైన చిన్న ముని రుకులమ్మ లతో పాటు దాదాపు 120 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, కౌన్సిలర్ దౌలు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, కోడిగుడ్ల సలాం, మధు, జయ కృష్ణ , నాయకులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన నిర్ణయమే శిరోధార్యం

- ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్



నవతెలంగణ - ధరూర్

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన నిర్ణయమే తమకు శిరోధార్యం అని ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అన్నారు.శుక్రవారం గద్వాల్ జిల్లా కేంద్రం లోని ఎన్ ఎస్ యూ ఐ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ , టీపీసీసీ నిర్ణయించిన అలంపూర్ సంపత్‌కుమార్, గద్వాల్ సరిత తిరుప తయ్య అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందన్నారు. అలంపూర్, గద్వాల్ నియోజకవర్గ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి బహుమతిగా అందజేస్తామన్నారు. గద్వాల్ జిల్లా యువత మరొక ఉద్యమానికి శ్రీకారం చుట్టాలే ఈ కుటుంబ పాలన లకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రాబో యే 40 రోజుల్లో యువకులు నడుం భిగించి, స్వేచ్ఛ తో ,ఆత్మగౌరవంతో సంక్షేమం, అభివృద్ధినీ అందించే దిశగా పనిచే యాలని అన్నారు. పారదర్శకతతో కూడిన ప్రభుత్వం కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరిం చాలన్నారు. అలంపూర్‌లో దళిత బిడ్డ కాంగ్రెస్ పార్టీ ఊపిరిగా , ప్రజల శ్రేయస్సును కోరే నాయ కులు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌ను ఆదరి ంచి అలంపూర్ ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. బహు జన బిడ్డ సరిత అభ్యర్థిత్వాన్ని బలపరిచి గద్వాల అభివృద్ధికి , అభ్యున్నతికి ప్రజలు అందరూ కృషి చేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నిరుద్యోగుల అస్తిత్వాన్ని ,ఆత్మగౌరవాన్ని దెబ్బతీ శాయని,అలాంటి పార్టీలను విస్మరించి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకురావాలనీ కోరారు. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉన్న అందరు కలిసి పనిచేసి కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్‌యూ ఐ నాయకులు పురుషోత్తం రెడ్డి , శ్రీరామ్, పరుష రామ్ ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిక



ధరూర్ : గద్వాల పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో శుక్రవా రం ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాదాపు 25మంది నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండలఅధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ సమక్షంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన కండువా కప్పి నడిగడ్డ హక్కుల పోరాట సమితిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పేద వర్గాల తరఫున ప్రశ్నించే గొంతుకగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి వేదికగా పోరాటం చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో గద్వాల నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీలో నిలబడి గద్వాల కోట పై బహు జన జెండా ఎగురవేద్దామని అన్నారు. ఈ సందర్భంగా నడిగడ్డ ప్రజలు పూర్తి మద్దతు తెలిపి ఒక్క సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. నడిగడ్డలో విద్యా, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు కొనసాగుదామని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో కొత్తింటి నర్సప్ప, అడవి రాముడు,నత్తి మాబన్న, అయ్యప్ప, నాగప్ప, కుక్కల నర్సన్న,ఆలూరు దేవప్ప, బొడ్డు దేవన్న, దొబ్బల హనుమంతు, శాంభన్న, స్వామి, మాబన్న, శివకుమార్ చేరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు ఎల్లప్ప, మాలింగప్ప,ప్యాట్ల రాములు, మాబన్న, దేవన్న, నాగేష్, కటిక గోపాల్ జీ, బోరింగ్, మల్లేష్, రమేష్, వెంకటన్న, నక్క సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పట్టు వస్త్రాల సమర్పణ

అలంపూర్: దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో శుక్రవారం దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను జోగులాంబ దేవిబాల బ్రహ్మేశ్వరులకు సమర్పించారు. ఈ వస్త్రాలను ఆలయ అర్చకులకు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వరుల కళ్యాణం..

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర లకు మూల నక్షత్ర శుభ సమయం ఉదయం 10 గంటలకు జోగులాంబ బాల బ్రహ్మేశ్వరులకు కళ్యాణం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4గంటలకు జోగులాంబ బాల బ్రహ్మేశ్వరులకు సింహవాహన సేవ నిర్వహించారు.





కాత్యాయని దేవిగా అలంకరణ..

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జోగులాంబ దేవికి కాత్యాయని దేవిగా అలంకరించారు. ఆలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకున్నట్టు ఆలయ కార్యనిర్వహణాదికారి పురేందర్ కుమార్, చైర్మన్ చిన్నకృష్ణయ్య తెలిపారు.

నేటి నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21(పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో నేటి నుండి వివిధ కార్యక్రమాలనుఈ నెల 31వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా పోలీసులు, ప్రజల సహకారంతో పోలీస్ శాఖ అధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో శనివారం ఉదయం 10: 00 గంటలకు భారీ ఎత్తున మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, అలాగే ఎర్రవల్లి లోని 10వ బెటాలియన్‌లో కూడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉదయం 08: 30 గంటలకు "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఘనంగా నివాళులు అర్పిస్తూ "స్మృతి పరేడ్", " పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్, ఎస్పీ హాజరై అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారని తెలిపారు. అనంతరం డీఎస్పీ కార్యాలయం నుంచి పాత బస్‌స్టాండ్ వరకు అమరుల త్యాగాలను స్మరిస్తూ ర్యాలీ ఉంటుందని తెలిపారు. 29న పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, పోలీసుల విధులు, అత్యవసర పరిస్థితుల్లో చేయాల్సిన పనులు, పోలీసులు చూపిన ప్రతిభ తదితర అంశాలపై విద్యార్థులకు సూచనలు, అవగాహన కల్పిస్తూ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, తదితర సామాజిక రుగ్మతలు , అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, తదితర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రదానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ఫోటోలను వీడియోలను అక్టోబర్ 25 తారీకు లోగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో, ఎస్పీమరియు ఐటీ కోర్ కార్యాలయాలలో అందించాలని తెలియజేశారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ ఈ నెల 26న ఉదయం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గద్వాల్ పట్టణంలోని ఓల్డ్ బస్ స్టాండ్ నుంచి జిల్లా సరిహద్దు బీచుపల్లి వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని విద్యార్థులకు ఆంగ్లం/తెలుగు/ఉర్దూలో ఆన్‌లైన్ వ్యాస రచన పోటీలకు(8వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు) విద్యార్థులను రెండు కేటగిరీ లుగా ఆహ్వానించడం జరుగుతోంది . ఈ పోటీలో పాల్గొనేందుకు 23-10-2023లోపు తమ వ్యాసాన్ని క్రింది లింక్‌లో సమర్పించాలి. కేటగిరీ -1 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'ప్రభావవంతమైన పోలీసింగ్ కోసం సాంకేతికతను ఉపయోగించడం, కేటగిరీ-2 డిగ్రీ అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన వారు "సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ఎదుర్కోవడంలో/ అరికట్టడం లో పోలీసుల పాత్ర/ROLE OF POLICE IN COMBATING MISUSE OF SOCIAL MEDIA%µµ *+¿ù %https://forms.gle/ b7bejvzfo6j 29Vuz6లింక్ లో మీ పేరు, విద్య తదితర వివరాలను నమోదు చేసి మీ వ్యాసాన్ని 500 పదాలకు మించకూడ కాగితంపై రాసి, ఆపై వాటిని ఇమేజ్ లేదా పీడీఎఫ్ ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా అక్టోబరు 21 నుంచి 31 వరకు అమరుల త్యాగాలను స్మరిస్తూ పోలీస్ త్యాగాల పై ప్రజలకూ అవగాహణ కల్పించాలని, అలాగే ప్రధాన కూడళ్లలో పోలీస్ సంగీతాన్ని వినిపించాలని తెలిపారు.విద్యార్థులకు ఆన్లైన్ వ్యాస రచన పోటీలకు సంబంధించి సంభందిత లింక్ ను కళా బృందం ద్వారా అవగాహణ కల్పించాలని తెలిపారు. పోలీసులకు సైతం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రదానం, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలిపారు.

సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి

- ఎస్పీ రితిరాజ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ఇన్సిడెంట్స్ ఫ్రీ గా అసెంబ్లీ ఎన్నికల నిర్వహించేందుకు కృషి చేస్తామని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించాక తోలి సారి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు, ఎన్నికల కోడ్‌ను పాటిస్తూ ఇన్సిడెంట్స్ ఫ్రీగా జరిపేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌లో బాగంగా జిల్లా సరిహద్దుల్లో 5 రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, 1 జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి సీజ్ చేసిన నగదు, పట్టుబడ్డ లిక్కర్, తదితర వస్తువుల వివరాలు వెల్లడించారు. నగదుకు సంబంధించి 39 కేసులు నమోదు చేసి రూ. 57,85,280/-నగదు జిల్లా కమిటీకి అప్పగిం చినట్లు తెలిపారు. లిక్కార్‌కు సంబంధించి 1292.33లీటర్లను (వీటి విలువ దాదాపు 7,79,965/-) సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. చీరలు, తదితర వస్తువులకు సంబంధించి రూ.37,78,205 విలువ జేసే వాటిని సీజ్ చేసినట్ల తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాప్స్ పై ప్రత్యేక నిఘ ఉంచామని తెలిపారు. ఎన్నికలకు జిల్లా పోలీస్‌కు అదనంగా సెంట్రల్ దళాలు సీఏపీఎఫ్ వస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మండల ప్రజలు శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయా మండలాల నుంచి చిన్నారులు, మహిళలు, మహిళా సంఘాల అధ్వర్యంలో వివిధపూలతో బతుకమ్మలను తయారు చేసి మండలానికి తరలించారు. మార్కెట్ యార్డులో ముగ్గులు వేసి బొడ్డెమ్మలు, ఆట,పాటలతో అలరించారు.ముఖ్య అతిథిగా వచ్చిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల, ఆయన కూతురు హాజరయ్యారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటున్నామని సూచించారు. ఇదే సాంప్ర దాయం ప్రతిఏటా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ యాదమ్మ, మండల అధ్యక్షురాలు జక్కుల అనురాధ,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, మహిళలు, చిన్నారులు, యువకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని భైరంకొండ గ్రామపంచాయతీ లోని పోలింగ్‌కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. గ్రామ పంచాయతీలోని 124 అంగన్వాడీ సెంటర్ (పాత పాఠశాల)భవనం, 125 యూపీఎస్ రెండు కేంద్రాలు ఉండగా 124 పోలింగ్ కేంద్రానికి పరిశీలించి పాత భవనం ఉండటంతో అట్టి భవనం కూల్చివేసి ఆ స్థానంలో కొత్త భవన నిర్మాణ పనులను పరిశీలించి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నిర్మాణ పనులు వేగంగా చేయాలని, ఎన్నికల నాటికి నిర్మాణం పూర్తిచేయాలన్నారు. లేనిచో గ్రామ పంచాయతీ భవనంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రంలో పోలింగ్ కేంద్రానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ తో పాటు ఆర్డీవో రాంచందర్, తహసీల్దార్ రాణ ప్రతాప్ సింగ్, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు కీలకం

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేటటౌన్ : ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం అని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీఆర్డీఏ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరై పలు సూచనలు చేశారు. ఎన్నికల ఘట్టంలో పోలింగ్ రోజు చాలా ముఖ్యమైనదని, పోలింగ్ సంద ర్భంగా చేయవలసిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తూ.చ తప్పకుండా చదవడమే కాకుండా, అందులోని అన్ని నియమాలను పాటించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనలు, రూల్స్ ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆయన కోరారు. పోలింగ్ సందర్భంగా చేయాల్సిన విధులు ,చేయ కూడని వాటిపై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలన్నారు.శిక్షణ పొందినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున పూర్తి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని చెప్పారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ తయారు చేసుకుని దాని ప్రకారం విధులు నిర్వహించాలని ప్రతి పనిపై శ్రద్ధ వహించాలని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ సందర్భంగా ప్రతి పి ఓ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్క్డ్ కాపీ, పీఓ,ఏపీఓ డైరీ, విధులు ,పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించినాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, మాక్ పోల్, ఈవీఎం ,వీవీ ప్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని చెప్పారు. మరోసారి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వాలని ట్రైనింగ్ నోడల్ అధికారిని ఆదేశించారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ పర్సంటేజ్ పూర్తి జాగ్రత్తగా వివరాలు సమర్పించాలని చెప్పారు. సమావేశంలో ఆర్డీఓ రాంచందర్, డీఆర్డీఏ గోపాల్ నాయక్, డీబిసిడీఓ.కృష్ణమాచారీ, డీ.ఈ.ఓ. ఘని,అధికారులు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

సహకార సొసైటీలను ఏర్పాటు చేయాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : ప్రతి గ్రామపంచాయతీలో సహకార సొసైటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 280 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, నాబార్డ్ ఆధ్వర్యంలో కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసి వ్యవసాయ పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పట్టు పరిశ్రమ, వ్యవసాయ తదితర శాఖల సహకారంతో కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేయాలన్నారు. సొసైటీ ఆడిట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. యాక్షన్ ప్లాన్, టూర్ మ్యాప్ ఏర్పాటు చేస్తే నాబార్డ్ వారు టార్గెట్ పూర్తి చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో, నాబార్డు అధికారి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి, డీఏఓ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకరణలో వాసవీమాత

కందనూలు : జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఆరవ రోజు వాసవి మాత సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ఏడు గంటల నుండి ప్రాతంకాల పూజలు మరియు గోపూజ దంపతులచే విశేష పూజ అమ్మవారి ఉత్సవ మూర్తికి నిర్వహించారు అనంతరం అశేష భక్తుల చేత సామూహిక పూజా కార్యక్రమాన్ని నిత్య హెూమం నిర్వహించారు. పట్టణానికి చెందిన అనేక మంది ఆర్యవైశ్యులు అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం సాయంకాల పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా సరస్వతీదేవి ఊరేగింపు నందికోళ్ల సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాం సుందర్ మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, ఐదవ రోజు సరస్వతి దేవి అలంకరణలో మాత భక్తులకు దర్శనం ఇచ్చారని ,అనేకమంది అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించాలని తదుపరి రోజులలో కూడా పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో శ్రీనివాస సిండికేట్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జూలూరి బాలస్వామి మాణిక్యమ్మ, జూలూరు సైదులు, మానస, ఆలం పల్లి కృష్ణ అనిత, బాదం జగదీశ్వర్, శశికళ దంపతులు పూజలు కుంకుమార్చన , ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. పూజలు నిర్వహించిన దంపతులను నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు జూలూరు సైదులు, కార్యదర్శి పలాది సంతోష్, కోశాధికారి పూరి అనిల్ , మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, పూరి వజ్రాలింగం, జూలూరి కుమార్ స్వామి, బికుమండ్ల శ్రీనివాస్ తోపాటు ఆర్యవైశ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.



కుమ్ములాటల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

- కాంగ్రెస్‌లో పదిమంది సీఎం అభ్యర్థులు
- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ముందు కర్ణాటక రాష్ట్రంలో అమలు చేయాలి
- కార్యకర్తల సమావేశంలో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి



కోస్గి : కుమ్ములాట కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నమ్మేస్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీలో సీఎం పదవి కోసం పదిమంది పోటీపడి కుమ్ములాడుకుంటున్నారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు , గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కోస్గి మున్సిపాలిటీ కేంద్రంలోని ఏపీ ఫంక్షన్ హాల్ లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా లేని అభివృద్ధిని కొడంగల్ నియోజకవర్గంలో ప్రజలు ఐదేళ్లలో చూశారని ఈ సంద ర్భంగా గుర్తుచేశారు. అనునిత్యం ప్రజల్లో తిరిగే పట్నం నరేందర్ రెడ్డి లాంటి ఎమ్మెల్యే కావాలా...... ఎన్నికల అప్పుడు వచ్చి మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ నాయకులు కావాలో ప్రజలు ఆలోచించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రజలను నమ్మించేందుకు మరో మారు కుట్రలు పన్నుతూ ఆరు గ్యారెంటీలు అని హామీలు ఇస్తున్నట్లు చెబుతున్నారు. ఆ ఆరు గ్యారెంటీలను మొదట పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం పార్టీ గెలుపునకు శ్రీరామరక్షగా నిలుస్తుందని, సీఎం కేసీఆర్ ముచ్చ టగా మూడోసారి సీఎం అవుతారని, కొడంగల్ లో పట్నం నరేందర్ రెడ్డి రెండవసారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధిస్తారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు, దళిత బంధు, బీసీ బందు, పథకాలను అమలు పరచామని అన్నారు. కొత్తగా మహిళలకు నెలకు రూ.3000 ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి బీమా పథకం లాంటి ఎన్నికల హామీలు అమలుపరిచి తీరుతామని అన్నారు. విజయం మనదే.. కార్యకర్తలు సైనికుల మాదిరి పని చేయండి... ఇంటింటికీ గడపగడపకు సీఎం కేసీఆర్ అమలుపరుస్తున్న అభివృద్ధి పథకాలను ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, బందప్ప, జనార్ధన్, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

- బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి



కోస్గి : దేశంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామంలో ప్రచారాన్ని చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వివిధ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు కేసీఆర్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని అన్నారు. ఏ వర్గానికి విస్మరించకుండా సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. సమానత్వం,సమ్మిళిత తత్వం, ప్రాథమిక విలువలె పునాదిగా తెలంగాణ పునర్నిర్మాణం జరుగుతుందని అన్నారు. సంపద పెంచాలి -ప్రజలకు పంచాలే .. అనే నినాదంతో సంక్షేమ పథకాలు అభివృద్ధి కి సమాన ప్రాధన్యత ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. అసరా పింఛన్లు రూ.2016 నుంచి 5016/ వరకు పెంచారాని, దివ్యంగులకు రూ 4016 నుంచి 6000/- వేల వరకు పెంచిన ఘనత ఒక్క బీఆర్ఎస్ పార్టీ కే చెందిందని అన్నారు. ఈ సారి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో తెల్ల కార్డు కలిగిన ప్రతి ఇంటికి రైతు బీమా తరహాలోనే ఎస్.ఐ. సి.ద్వారా రూపాయలు రూ.5 లక్షల జీవిత భీమా కల్పిస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన 100శాతం ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మనావియా కోణంతో అర్హులైన పేదలకు రూ.400/రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్‌లో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నారాయణ పేట కోర్టు ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ దత్తాత్రేయా, పారా లీగల్ వాలెంటర్స్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయా మాట్లాడుతూ న్యాయ సేవ సంస్థలో ప్రజలకు వారి హక్కులపై న్యాయ సంస్థల ద్వారా పరిష్కారాన్ని పొందడంపై అవగాహన కల్పించారు. న్యాయాన్ని పొందడంలో న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, న్యాయ సహాయం, న్యాయవాది, తీర్పు, అమలు వంటివి న్యాయ సేవలు, సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టం, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, ఆడది అబలా కాదు ఆదిశక్తి, స్త్రీ , పురుష ఆధిక్యత, వరకట్న వేధింపులు, సఖి సెంటర్, వోల్డేజ్ హెూమ్, విత్తనాలు, మందులు, భూమి సాగు చేసే విధానం, రైతు బంధు, గవర్నమెంట్ వచ్చే బెనిఫిట్స్ , రైతు చట్టాలపై , ఎరువుల చట్టం, భూమిసాగు విధానం వంటివాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలెంటర్స్ హాజమ్మ, కే.నారాయణ, ఎస్.నర్సిములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన.. పైప్‌లైన్ లీకేజీ పనులు

- గుంతల తవ్వి పూడ్చడంలో అలసత్వం
- ప్రమాదాలకు నిలయంగా గుంతలు
- ఆందోళనలో వాహనదారులు
- అధికారులు స్పందించాలని స్థానికుల వేడుకోలు



నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ పనులు నత్తనడకన కొనసా గుతున్నాయి. పైప్‌లైన్ లీకేజీ ఉన్న గుంతలు తవ్వి అలాగే వదిలివేయడంతో రాత్రి వేళల్లో వాహన దారులు, పాదచారులు రాక పోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారిందని వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. గుంతల వద్ద ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు లేకపోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు గుంతలో పడి పలు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ సిబ్బంది స్పందించి గోతుల వద్ద ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని వార్డు ప్రజల కోరుతున్నారు. వార్డులో పిచ్చి మొక్కలు తొలగించి అక్కడే వదిలిపెట్టడంతో దోమల బెడద ఎక్కువైందని వీధి ప్రజలు వాపోతున్నారు. దోమ కాటు తో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల బారిన పడే అవకాశాలు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ సిబ్బంది వదిలి వేసిన పిచ్చిమొక్కలను తొలగించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్‌కు చెప్పినప్పటికీ పెడ చెవిన పెడుతు న్నారని వార్డుప్రజలు పేర్కొంటున్నారు. తాత్కాలిక సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీధర్‌కు ఈ విషయమై వివరణ కోరగా నా పరిధిలోకి అ వార్డు రాదని జవాబు ఇచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఏది ఏమైన ప్పటికీ కమి షనర్ చొరవ తీసుకొని తొలగించిన పిచ్చిమొక్కల చెత్తను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జగదీశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీని వీడడం దురదృష్టకరం

- టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వరుడు
- ఆకునమోని రాము యాదవ్

కొల్లాపూర్ : కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడడం చింతలపల్లి జగదీశ్వర్ రావు దురదృష్టకరమని రంగినేని జగదీశ్వరుడు, ఆకునమోని రాము యాదవ్ అన్నారు. శుక్రవారం. కొల్లాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాను కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీకి నాలుగున్నర సంవత్సరాలు సేవలు అందించానని జగదీశ్వర్ రావు చెప్పారని, కానీ ఆయన 2021 అక్టోబర్ 12 న మహబూబ్ నగర్ లో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని, అంటే దాదాపు రెండు సంవత్సరాల పది రోజులు మాత్రమే కానీ జగదీశ్వర్‌రావు నాలుగున్నర సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించానని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు విజయానికి సోపానాలుగా మారుతాయని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పవనాలు బలంగా వీస్తూ ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికార బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఘోర పరాజయం

పాలు అవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షాగాది నరసింహ, తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్, తాలూకా జనరల్ సెక్రెటరీ శివరాజ్, కొల్లాపూర్ మండల యూత్ ప్రెసిడెంట్ కాటం మౌలాలి, కొల్లాపూర్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బాబా, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునమోని శేఖర్ యాదవ్, వెంకటస్వామి, కాటమోని రాము యాదవ్, శంకర్, చంద్రశేఖర్, డ్రైవర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతులు నిర్వహించాలి

నారాయణపేటటౌన్ : ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించాలి అడిషనల్ సెక్రటరీ లోకేష్ కుమార్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమాం నారాయణపేట జిల్లా ఎన్నికల అధికారులతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు, ఎలక్షన్స్ సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023 కు సంబంధించి ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించి ప్రదేశాలు సూచించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ లకు మాస్టర్ ట్రేనర్స్ చే శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మొదటి,ర్యాండో మిషన్ పూర్తయిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రాంచందర్,ఏ.ఓ.నర్సింగ్ రావు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

– ప్రజాసంఘాల నాయకులు



నారాయణపేటటౌన్ : సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్‌పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రజా సంఘాల నాయకులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని దేశాయ్ పల్లి, ముస్తాపేట గ్రామాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మద్దతు తెలిపి మాట్లాడుతూ సీఐటీయూ నారాయణపేట జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. కార్మికులకు అన్యాయం జరుగుతే సిఐటియు వెంటనే స్పందిస్తుందని పేర్కొన్నారు. కార్మికుల పక్షాన పోరాడిన సీఐటీయూ జిల్లా కార్యదర్శిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం కార్మికులకు సరైన జీతాలు చెల్లించకపోవడంతో కార్మికుల పక్షాన ఉండి పోరాడడం తప్పా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంబాయి రాములు, నాయకులు ఎం. లాలప్ప ,అంజప్ప, హన్మంతు, రాములు, బి. లాలప్ప, గోవిందు, రాజు, సిద్ధప్ప, కాషప్పలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగానే నారాయణపేట జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న సందర్భంగా అక్కడి పోలీసు యంత్రాంగం అమానుషంగా లాటి చార్జి చేసి మహిళలని చూడకుండా అంగన్వాడీ టీచర్ల పై, అదేవిధంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌పై లాఠీచార్జి జరిపి గాయపరచడమే కాకుండా అక్రమంగా వారిపై 307 సెక్షన్ల క్రింద హత్యాయత్నం కేసు నమోదు చేయడం సమంజసం కాదన్నారు. అకారణంగా శాంతియుతంగా నిరసనకు కార్యక్రమం చేపడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శిపై అత్యాయత్నం కేసు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని ఆ సెక్షన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు, సీఐటీయూ సీనియర్ నాయకులు భరత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. అంజనేయులు , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వాకిటి వెంకటయ్య, డీవైఎఫ్ఐ నాయకులు గొల్ల నరేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

